151) బౌళి

ప|| నానామార్గముల నాటుకొను నొకయోగి। మానిమీదితపసి సామాన్యుడాయోగి॥

చ|| వున్ననునవమాస గూడ బొదిగీ నొక్కొకయోగి। కన్నులచూపులు సరిగా చూచు నొకయోగి।
మిన్నునూయి చేతాట జేది మెచ్చు మింగు నొకయోగి। వెన్న సన్నముగ నూరి వీగు నొకయోగి॥

చ|| గాలి ముడియగ గట్టి కలుగుడిగట్టుయోగి। నాలిమింటివిత్తి వెట్టి నగు నొకయోగి।
మూలనిధానము గని ముందు గానడొకయోగి। నేల దలకిందుసేసి నిక్కు నొకయోగి॥

చ|| గతజలములకెల్ల గట్టుగట్టు నొకయోగి। తతి బూవులమాటల దడిగట్టు యోగి।
యితవైనశ్రీవేంకటేశునిమఱగు చొచ్చి। గతిగనె నాతడొక్కడే యోగి॥